మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, నవంబర్ 15, 2023 | పేజీలు :



### ప్రలోభాలకు గురై

# ఓట్లను వేయొద్దు



- **పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

**పాలకుర్తి, నవంబర్ 14, మనం న్యూస్ :** 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణతి ఇంకా రాలేదు. ఎన్నికలంటే సీటీలు, డోళ్లు, డప్పులు, లొల్లి లొల్లి లొకాండం, అబద్ధాలు, అభాండాలు, ఇష్టమొచ్చిన ఆరోపణలు, తిమ్మిని బమ్మిని చేసి ప్రజలను గోల్ మాల్ తిప్పేటటువంటి పిచ్చి పిచ్చి కార్యక్రమాలన్నీ జరుగుతావున్నయ్. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల గుణగణాలను చూస్తూనే, అభ్యర్థి వెనుక ఉన్న పార్టీల చరిత్రను చూడాలె. అభ్యర్థి ఎన్నిక తర్వాత ఆ అభ్యర్థి ప్రభుత్వం ఏర్పడుతది. ప్రభుత్వం మంచిదైతే వచ్చే ఐదేండ్లు ప్రజలకు మంచి అయితది. ఒకవేళ ప్రభుత్వం బాగాలేకుంటే వచ్చే ఐదేండ్లు ఆగమాగం అయిపోతది. మీ గ్రామాలకు, తాండాలకు, బస్తీలకు వెళ్లిన తర్వాత నేను చెప్పిన మాటలను చర్చకు పెట్టండి. ప్రలోభాలకు గురై ఓట్లను వేయొద్దు. మీరు వేసే ఓటు మీ తలరాతను మారుస్తుంది. ప్రజలు ఆలోచించి, నిజానిజాలు గమనించి ఎప్పుడైతే ఓట్లేస్తరో అప్పుడే ప్రజలు గెలుస్తరు. ప్రజలు -మిగతా 2లో

### నేను స్థానికురాలినే

# దద్దమ్మల మాటలు వినకండి

- **ఓడిపోతామనే భయం కడియం శ్రీహరికి ఉంది**
- **నాయకులను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతుండు**
- **వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే గెలిచేది నేనే**
- **స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర**



**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 14, మనం న్యూస్ :** ఓడిపోతానని భయముతో నేను స్థానికురాలను కాదని స్థానిక భారత రాష్ట్ర సమితి నాయకుడు అభ్యర్థి కడియం శ్రీహరి నాయకులను కాపాడుకునేందుకు నానా తంటలు పడుతున్నాడని ఎన్ని కుట్రలో కుతంత్రాలు చేసిన రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్టేషన్ ఘన్పూర్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అందుకు ప్రజలు యువత నిరుద్యోగ యువకులు మేధావులు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ముందుకు వస్తున్నారని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 30 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్న కడియం శ్రీహరి డాక్టర్ రాజయ్యలు ఎందుకు ప్రజల్ని విస్మరించారని ఈ ఎన్నికలలో కడియం శ్రీహరి ఓటమి తప్పదని ఆయన వర్ధన్నపేటకు వెళ్లడం ఖాయమని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో తప్పకుండా మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుం టుందని ఆయన ఇచ్చిన భరోసా తప్పకుండా ప్రజలకు నెరవేస్తారని రానున్న కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేరే విధంగా కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారుపెద్ద ఎత్తున నన్ను గెలిపించడానికి వచ్చిన అమ్మాయిలమ్మ తల్లులకు కార్యకర్తలకు నాయకులకు నియోజకవర్గ ప్రజలకు చేతులెత్తి మొక్కిచెబుతున్న తప్పకుండా ఈసారి నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆమె కోరారు.

### శిశుపాలుడు 100 తప్పులు పూర్తయ్యాయి

# శిరచ్ఛేదనం జరగాల్సిందే

- **కెసిఆర్ పాపాల భైరవుడు స్టేషన్ ఘన్పూర్ ఎన్నికల ప్రచార సభలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి**



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 14, మనం న్యూస్ :** శిశుపాలునికి 100 తప్పులు పూర్తయినట్లు ఆనాడు మనకు నేర్పిన అనేక ఉదాహరణలు ఉన్నాయి ఈనాడు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో డాక్టర్ తాటికొండ రాజయ్య కడియం శ్రీహరి అనేక తప్పులు చేశారు అందుకే 100 తప్పులు పూర్తయ్యాయి ఇక మొదలు పెడదాం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాపాల భైరవుడు పాపాల భైరవుని కథ ముగిసినట్లే అంటూ పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక అభ్యర్థి సింగపురం ఇందిరా గెలుపును కాంక్షిస్తూ బహిరంగ సభ నిర్వహించారు ఈ సభకు స్టేషన్ ఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు సిరీస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఆడబిడ్డ ఇక్కడ పోటీ చేస్తుంటే రాజయ్య, శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. -మిగతా 2లో

### ఇచ్చిన హామీలను పక్కన పెట్టి

# ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన



**హనుమకొండ, నవంబర్ 14, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తామని 60 వ డివిజన్ ప్రజా దీవన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవన యాత్రలో భాగంగా మంగళవారం హన్మకొండ 60 వ డివిజన్ లో బృందావన్ అపార్ట్మెంట్ నుండి ప్రారంభమై పోస్టాఫీసు వెనకాల, తెనగవాడ, గౌడవాడ, కుమ్మరివాడ, మిడిదొడ్డి వాడ, గర్జే స్కూల్ మీదుగా సాగి వడ్డేపల్లి వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో హన్మకొండ వాసులకు అభివృద్ధి ఫలాలు అందని ద్రాక్షలా మారాయి, మధ్యలోనే ఆగిన స్మార్ట్ సిటీ పనులు, అందుబాటులోని రాని నూతన అండర్ డ్రైనెజ్ వ్యవస్థ, ఎమ్మెల్యే డివిజన్ లోనే డ్రైనేజ్ వ్యవస్త సరిగా లేదు ఇంకా అతను ప్రజలకు ఏం చేస్తాడు ? కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంతవరకు ఇవ్వలేదు. ముందు -మిగతా 2లో

## ఇచ్చిన హామీలను పక్కన పెట్టి...

**మొదటి పేజీ తరువాయి....** చూపు లేని నాయకుడు వినయ్ భాస్కర్, ఇతను ఇతని అనుచరులు చేసిన భూకబ్జాల వల్లనే మొన్నటి వరదల్లో హన్మకొండ నగరం మునిగింది. వరదలతో అతలాకుతమైన ప్రజలకు ఆర్థిక సహాయం అందించలేదు కనీసం వారిని పరామర్శించిన పాపాన పోలేదు వేల కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేశాం అంటున్న ఎమ్మెల్యే ఒక్కసారి ఈ ముంపు ప్రాంతాలను సందర్శించి ఏం అభివృద్ధి చెందిందో చెప్పాలి.ఇదేనా మీ ప్రగతి ? అభివృద్ధి ? నగరాభివృద్ధి కి ఏటా వంద కోట్లు ఇస్తాం అన్న సీఎం కెసిఆర్ హామీ ఏమైంది బిఆర్ఎస్ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదు, కాంగ్రెస్ పార్టీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక ప్రజల్లో తాము ఎక్కడ చులక అయితం అనే ఉద్దేశంతో నాపై కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీలో నన్ను అణగదొక్కాలని, నన్ను ధైర్యంగా ఎదుర్కొనలేక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఎన్నో కుట్రలు చేసాడు. నాపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు కమీషన్లకు కక్కుర్తి పడుతూ అభివృద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో ఉద్యమకారులను పక్కన పెట్టిండు కుటుంభ సభ్యులను తీసుకొచ్చిండు కుటుంబ పార్టీగా మర్చిండు. తొమ్మిది సంవత్సరాలల్లో 90 సంవత్సరాల్లో చేసే దోపిడీ చేసిండు కేసిఆర్ అధికారం కోల్పోతామనే భయంతో కొందరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై దాడులుకు పాల్పడుతున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనుకోటి పున్నం చందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, పులి రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, కొంటె సుకన్య, గదల, తాళ్ళపల్లి సుధాకర్, తాళ్ళపల్లి మేరీ, బి కుమార్ యాదవ్, నసీం జాహన్, డాక్టర్ పి రామకృష్ణ, కేతిడి దీపక్ రెడ్డి. అనిల్, ఎర్ర మహేందర్, ఎస్ కుమార్ యాదవ్, మహమ్మద్ ముస్తాక్ నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు టోపీలు పెట్టే దేరా బాబులు మీరే

**-రాష్టంలో కెసిఆర్, పాలకుర్తిలో దగుల్బాజి దయాకర్ రావు**

**-మేము ప్రజా సేవకులం మాత్రమే**

**-ఒక్కసారి అవకాశం ఇస్తే పాలకుర్తిలో అభివృద్ధి మార్పు అంటే ఏంటో చూపిస్తాను**

**-తొర్రూరు సభలో సీఎం కేసీఆర్ చేసిన**

**-వ్యాఖ్యలకు కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి కౌంటర్**



**పాలకుర్తి, నవంబర్ 14, మనం న్యూస్ :** అభివృద్ధి ముసుగులో కొంగజపం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ప్రజలకు టోపీలు పెట్టే దేరా బాబులు మీరేనని పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని హనుమాన్ల ఝూన్సీ యశస్విని రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. మంగళ వారం తొర్రూరు లో జరిగిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ యశస్విని రెడ్డి దిమ్మ తిరిగే కౌంటర్ ఇచ్చారు. మేము ప్రజా సేవకులంలి మాత్రమేనని రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలకుర్తిలో దగుల్బాజీ దయాకర్ రావు లే మోసగాళ్లని దుయ్యబట్టారు. ప్రజాసేవలి కోసమే విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని వచ్చామని మా కోసమో మా పిల్లల కోసమో మీరు దోచుకున్నట్లు దోచుకోవడానికి రాలేదని స్పష్టం చేశారు. పాలకుర్తి ప్రజలు కోరుకున్నందుకే ప్రజా సేవ చేయడానికి మా అత్తమామలు ఝూన్సీ రాజేందర్ రెడ్డి వచ్చారని తెలిపారు.ఇప్పటికే పాలకుర్తిలో ఎర్రబెల్లి నియంత పాలన కొనసాగుతుందని మరోసారి ఎర్రబెల్లి గెలిస్తే ప్రజలు నరకయాతన అనుభవిస్తారని మా అత్తగారితో ప్రజలు చెప్పారని లిప్రజల కోసమే మేము ఎన్నికల బరిలో దిగామని అన్నారు.ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పాలకుర్తిలో అభివృద్ధి, మార్పు అంటే ఏంటో చూపిస్తాను అని ధీమా వ్యక్తం చేశారు.

### చక్కని వాక్యోపదేశం చేసిన

# రెవరెండ్ పాస్టర్ కాలేబ్

**-పాల్గొన్న సిస్టర్ షారోన్ షకినా గ్లోరీ కాలేబ్**

**చంద్రపూర్, నవంబర్ 14, మనం న్యూస్ :** చంద్రపూర్ మహారాష్ట్ర లో రెవరెండ్ పాస్టర్ కాలేబ్ చక్కని వాక్యోపదేశం అందించారు. ఎంతో మంది ప్రజలు బలపడ్డారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ షారోన్ షకినా గ్లోరీ కాలేబ్ పాల్గొన్నారు.




# శిశుపాలుడు 100 తప్పులు పూర్తయ్యాయి...

**.మొదటి పేజీ తరువాయి...** రాజయ్య, శ్రీహరి గురించి నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు శ్రీహరి సంగతి రాజయ్య చెప్పిండు రాజయ్య సంగతి శ్రీహరి చెప్పిండు.. ఇద్దరూ ఉప ముఖ్యమంత్రిగా పని చేసి ఉద్యోగం ఊడగొట్టుకున్నోల్లే, ఇద్దరి జాతకాలు తెలుసు కాబట్టే ఉద్యోగం ఇచ్చి మధ్యలోనే ఊడగొట్టిండు. కేసీఆర్ కే వీళ్లపై నమ్మకం లేదు.. అలాంటిది ప్రజలు ఎలా నమ్ముతారు అంటూ వారి పైన తీవ్రంగా విమర్శలు చేశారు.స్టేషన్ ఘనపూర్ కు వందపడలకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ తెచ్చే బాధ్యత నాది పదేళ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు బిఆర్ఎస్ ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే కాంగ్రెస్ 12 మంది మహిళలకు టికెట్లు ఇచ్చింది.పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసిందేం లేదు తన కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చుకుండు దద్దమ్మ దయాకర్ రావును మంత్రిని చేసిండు సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకుంటుంటే.. ఈ దద్దమ్మ దయాకర్ రావు వాళ్లను ఖాళీ సీసాలు అమ్ముకోమంటారా ? రాష్ట్రంలో ఆడబిడ్డలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి కేసీఆర్ పాలనలో దాపురించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుంది. లేకపోతే 30 లక్షల మంది నిరుద్యోగ యువకులు అడవి బాట పట్టే పరిస్థితి వస్తుంది. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే. ఈ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చింది. శిశుపాలుడి వంద తప్పులు పూర్తయ్యాక శిరచ్ఛేదనం జరిగిందిపాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయి.ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే. బిఆర్ఎస్ ప్రభుత్వం నేల కూలలాల్సిందే. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతీ నెలా 2500 అందిస్తాం 500 లకే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తాం రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15 వేలు అందిస్తాం రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12 వేలు అందిస్తాం.. ఆనాడు 9 గంటలు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్..ఇప్పుడు 24గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ దిపేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం.చేయూత పథకం ద్వారా రూ.4 వేలు పెన్షన్ అందిస్తాం..ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిచే బాధ్యత కాంగ్రెస్ ది. స్టేషన్ ఘనపూర్ లో ఇందిరమ్మను 25 వేల మెజారిటీతో గెలిపించండి..ఇక్కడ ఇందిరమ్మను గెలిపిస్తే అక్కడ సోనియమ్మను గెలిపించినట్లే అంటూ ఆయన కార్యకర్తలను నాయకులను అక్కడికి వచ్చిన మహిళలను ఉత్సాహ పరిచయ ప్రసంగాన్ని రేవంత్ రెడ్డి చేశారు. మళ్లీ వస్తాను విజయోత్సవ సభలను జరుపుకుందాం అంటూ ఆయన అందరికీ సెలవు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సభలో స్టేషన్ఘన్పూర్ స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర నాయకులు అద్దంకి దయాకర్, శోభ, రియాజ్, ఎల్లయ్య, దిలీప్, జగదీశ్ రెడ్డి, కట్ట మనోజ్ రెడ్డి, శిరీష్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గుర్రం యాదగిరి, చిరంజీవి, అమృతారావు, బిక్షపతి, ఎంపీపీ వరలక్ష్మి, సతీష్ లతోపాటు ఏడు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రేవంత్ రెడ్డి సమక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ జడ్పిటిసి మారబాక రవి పార్టీలో చేరుతున్నట్టు ప్రకటన చేస్తూ కాంగ్రెస్ కండువా నువ్వు కప్పుకున్నారు

# ప్రలోభాలకు గురై...

**మొదటి పేజీ తరువాయి....** గెలిసేదే నిజమైన ప్రజాస్వామ్యం. పార్టీల చరిత్ర, నడవడిక చూడాలె. వాళ్లకు అధికారం ఇస్తే ఏం జేసింద్రు ? ఏం చేస్తరనేది కూడా చూడాలి. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం, తెలంగాణ ప్రజలను కాపాడటం కోసం. యాభై ఏండ్లు అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది ?.. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏం చేసిందని చూడాలి. తెలంగాణ వచ్చినప్పుడు పాలకుర్తి ఎట్లా ఉండె. ఇవ్వాల జరిగిన మంచి అభివృద్ధిని చూడండి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడక ముందు పాలకుర్తి నుంచి వేలాది మంది బతుకపోయింద్రు.

ఇవ్వాల పాలకుర్తికే వేరే రాష్ట్రం వాళ్లు నాట్లేయడానికి, పనిచేయడానికి వస్తా ఉన్నరు. ఉద్యమ సమయంలో పాలకుర్తికి చాలా సార్లు వచ్చిన. ఆరోజు ఎస్సారెస్పీ కాలువలల్లో గడ్డి, చెట్లు మొలిచి, కూలిపోయి ఉండె. నీళ్లొస్తయని ఎవరికీ ఆశలు లేకుండే. ఆనాడు దేవాదుల పూర్తి కాలేదు. తెలంగాణ సాధించుకుని మన ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాక దేవాదులను పూర్తి చేసి, కాళేశ్వరం కట్టి నీళ్లు తీసుకొస్తే పాలకుర్తిలో లక్షా ముప్పై ఐదు వేల ఎకరాలకు నీరంది అద్భుతమైన పంట పండుతున్నది.ఇవ్వాల బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమాను ఇస్తున్నది. కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతు బంధు దుబారా అంటుండు. దయాకర్ రావు గెలిస్తే రైతుబంధు రూ.16 వేలు అవుతుంది. కాంగ్రెస్ గెలిస్తే రైతు బంధు మాయమైతుంది. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఏమో రైతులకు 3 గంటల కరెంటు చాలు అంటుండు. పిసిసి అధ్యక్షుడే 3 గంటల కరెంటు చాలని బల్ల గుద్ది చెబుతున్నడు. కేసీఆర్ కు ఏం తెల్వది..10 హెచ్‌పి మోటార్ ను రైతులు పెట్టుకుంటే గంటకు ఎకరం పొలం పారుతది..మూడు గంటలు చాలు అంటుండు. రైతుల దగ్గర 10 హెచ్‌పి మోటార్ ఉంటదా ? రైతులకు ఉండేదే 3 హెచ్‌పి, 5 హెచ్‌పి. మోటార్లు, మరి 10 హెచ్‌పి మోటార్లు ఎవరు కొనియ్యాలె ?

రాష్ట్రంలో చట్టబద్ధంగా 30 లక్షల మోటార్లు ఉంటే..అదనంగా మరో రెండు మూడు లక్షల మోటార్లు ఉంటయ్. వీటన్నింటికీ 10 హెచ్‌పి మోటార్లు కొనాలంటే ఎవరు కొనాలె ? 10 హెచ్‌పి మోటార్లతో నీళ్లు గుంజితే బోర్లల్లో నీళు ుంటాయా ?

ఎన్నికలప్పుడు తియ్యగ పుల్లగ మాట్లాడి ఆరు సందమామలు తెస్తం.. ఏడు సూర్యులను తెస్తమంటరు. ఎన్నికలొచ్చినప్పుడే కాంగ్రెస్ లాంటోళ్లు ఎవరన్నా వచ్చి చెబితే గోల్ మాల్ కావొద్దు. కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు పరిపాలించింది. 10 సార్లకు పైగా ప్రజలు ఛాన్సిచ్చింద్రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తమని ఆ పార్టీ జాతీయ నాయకుడు రాహూల్ గాంధీ, పిసిసి అధ్యక్షులే స్వయంగా చెబుతున్నరు. ధరణి పోర్టల్ ను ఎందుకు తెచ్చినం? ఏ కారణం చేత తెచ్చినం? ధరణి లేకముందు ప్రభుత్వంలో ఏ చిన్న పని కావాలన్నా..పహాణీ, నకల్ తెమ్మని ఈ కాగితం లేదు..ఆ కాగితం లేదని.. ఎల్లయ్య భూమి మల్లయ్యకు రాయడం..మల్లయ్య భూమి పుల్లయ్యకు రాయడం..జుట్లు జుట్లు ముడేయడం.. ఇలాంటి అనేక పంచాయతీ పెట్టడం చేసేవారు. రైతుల భూములకు ఆనాడు వీఆర్వో, గిర్దావర్, ఎమ్మార్వో, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్.. అనేక మంది భర్తలుండేటోళ్లు. భూములపై వాళ్లదే పెత్తనమంతా. ఇవ్వాల ధరణి వచ్చాక..ప్రభుత్వం దగ్గర, ప్రభుత్వ అధికారుల దగ్గర ఉన్న అధికారాన్ని తీసి ప్రభుత్వం రైతులకు, ప్రజలకు అప్పగించింది. మీ బయోమెట్రిక్ పెడితేనే మీ భూమి మారుతుంది తప్ప లేకుంటే దానిని మార్చే అధికారం ముఖ్యమంత్రికి కూడా లేకుండా మన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. రైతు బంధు, రైతు బీమా, పంట కొనుగోలు పైసలన్నీ రైతులందరికీ ధరణి ద్వారానే వస్తున్నయ్. మరి ధరణి'ని తీసేస్తే రైతులకు డబ్బులు ఎలా వస్తయ్ ? ధరణి' తీసేస్తే..పహాణీ నకల్లు, అధికారుల చుట్టూ తిరగడం మళ్లీ మొదటికే వస్తది. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టైతది. నా ప్రాణం అడ్డం పెట్టి నేను తెలంగాణ తెచ్చిన కాబట్టి మీ బతుకులు చెడిపోవద్దని చెబుతున్నా. ఈ హక్కులు సామాన్యంగా రావు. యాభై ఏండ్లపాటు ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉన్నా మీ పెత్తనం మీకు ఇయ్యలేదు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. రైతులు బాగుపడాలని మన బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నది.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**దామెర, నవంబర్ 14, మనం న్యూస్ :** నియోజకవర్గంలోని దామెర మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన వారిలో..కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ పెండ్లి కొమురెల్లి, నాయకులు మైల వేణు, జంగిలి లోకేష్, కావటి రాజు, పిండి సాంబరాజు, మైల విష్ణు, మైల లక్ష్మయ్య, ముస్కుల సుధాకర్ తదతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**బచ్చన్నపేట, నవంబర్ 14, మనం న్యూస్ :** బచ్చన్నపేట మండలం ఎస్సీ కాలనీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధ మల్ల కిష్టయ్య మరియు రాష్ట్ర కిసాన్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాశి నగర్ గ్రామం చొప్పరి కొమరయ్య, అలింపురం నుండి జ్యోతి బైరయ్య తమ అనుచరులతో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో జనగామ లోని తమ పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి చేర్చారు. వీరి వెంట పార్టీ కార్యకర్తలు తదితరులు వున్నారు.

## ఎర్రం కార్తీక్ జన్మదిన వేడుకలు



**వరంగల్, నవంబర్ 14, మనం న్యూస్ :** ఈ రోజు 27వ డివిజన్ యూత్ నాయకులు ఎర్రం కార్తీక్ జన్మదిన వేడుకలు కొండా సుష్మిత పటేల్ (చిట్టి అక్క) మాజీ ఎంఎల్‌సి వర్యులు కొండా మురళీధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగాలంటే కేసీఆర్‌కి మద్దతుగా నిలబడాలి



**వరంగల్ సంగెం, నవంబర్ 14, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన మాజీ విద్యాకమిటి చైర్మన్ అనుముల యుగేందర్, మొండ్రాయి గ్రామ పంచా యతీ కో-ఆప్షన్ మెంబర్ అనుముల శ్రీలత పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి మద్దతు తెలుపుతూ వారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, దానికి మనందరం కలిసిగట్టుగా మరింత ముందుకు తీసుకువెళ్లాలని దానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అండగా నిలవాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్ని త్యాగాలైనా చేయాలి





### అద్దంకి దయాకర్

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 14, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ ప్రచార సభలో రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సింగపురం ఇందిర ఇతర నాయకులతోపాటు అద్దంకి దయాకర్ కూడా సభలో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు అవకాశం ఉండి టికెట్టు వస్తుందని నమ్మకంతో ఉన్న కాంగ్రెస్ అధిష్టానం నాకు టికెట్ ఇవ్వకుండా నా మిత్రునికి టికెట్ అందించారు అయితే నేను అధిష్టాన నిర్ణయం ప్రకారం టికెట్ అందించిన వ్యక్తిని తప్పకుండా గెలిపిస్తానని భరోసా ఇచ్చానని అదే కాంగ్రెస్ పార్టీకి నాయకులకున్న గొప్పతనం అని వారన్నారు. మనందరి గురి ఈ రాష్ట్రంలో దగాకూరు దగులుబాయి కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు లాంటి వ్యక్తులను గద్దె దించాలంటే మనలో మనం కొట్లాటలు గొడవలు పెట్టుకోరాదని అందుకోసమే నేను నా టికెట్ను త్యాగం చేశానని వారన్నారు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో సింగపురం ఇందిర ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని అందుకు ప్రతి కార్యకర్త నాయకులు ప్రజలు ఆమెకు ఓట్లు వేసి ఘన విజయం సాధించాలని వారు కోరారు

# గ్యారెంటీ లేనివాళ్ళు వస్తున్నారు జాగ్రత్త





**-నమ్మి మోస పోవద్దు**
**బిఆర్ఎస్ వస్తే సంక్షేమం..కాంగ్రెస్ వస్తే అంధకారం**
**-మళ్ళి వచ్చేది కారే.. అభివృద్ధి చేసేది సారే**
**-పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**బచ్చన్నపేట, నవంబర్ 14, మనం న్యూస్ :** సాగునీరు, తాగు నీరు అందించిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు పల్లా,గ్యారంటీ లేని కాంగ్రెస్ వారు వస్తున్నారాని వారితో జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టి జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జనగామ నియోజకవర్గ పరిధి బచ్చన్న పేట మండలం పడమటి కేశవపూర్, నాగిరెడ్డి పల్లి, గంగాపూర్, నారాయణ పూర్, నక్కవాని గూడెం గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు..స్థానిక నాయకులతో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఆయా గ్రామాలకు వెళ్లినప్పుడు ముందుగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కాగా పల్లా ప్రచారానికి జనం నుంచి అపూర్వమైన స్పందన వస్తోంది. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం చేపట్టిన ప్రగతి, సంక్షేమ కార్య క్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా జై కేసీఆర్, జై పల్లా..జై జై బీఆర్ఎస్ నినాదాలతో హొరెత్తించారు.. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోని సమస్యలన్నీ తెలుసుకుని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తా, ప్రచారంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు వస్తున్నాయో లేదా తెలుసుకుంటున్న ప్రత్యేక గ్రామ ప్రణాళిక ద్వారా వాటిని పరిష్కరిస్తానన్నారు.ఆసరా పించన్లు, పిల్లలకు సంబంధించిన ఉద్యోగాలు, ఇళ్లు, ఇతరాలను అర్హులకు అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది కావున వాటిని సాధ్యమైన తొందరగా ఇప్పించే బాధ్యత ప్రజాప్రతినిధిగా నాపై ఉంటుందన్నారు. ఇల్లు లేని వారందరికీ గృహలక్ష్మి కింద కొందరికి ఇళ్లు పెట్టారు. ఒక వేళ సరిపోకపోతే సీఎం కేసీఆర్ తో మాట్లాడి ఇంకో మూడు వేలు, నాలుగు వేల ఇళ్లు మంజూరు చేయించి అర్హులందరికీ ఇల్లు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటా అని అన్నారు. నెల రోజుల్లోనే కలెక్టర్ ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర కూర్చొని అర్హులందరికీ అసరా, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు ఇలా అన్ని పింఛన్లు ఇప్పటించే బాధ్యత నాదేనన్నారు. ఇంతకుముందు రూ. 2వందలు ఉన్న పింఛన్ రూ. 2వేల కు చేశాడునన్నారు కేసీఆర్ అన్నారు, అలాంటి పింఛన్ ను కేసీఆర్ రూ.5వేలు పెంచబోతున్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ. 3 వేల పింఛన్ ఇవ్వబోతున్నారని వచ్చే నెల నుంచి రూ. 4వందలకే గ్యాస్ బండ వస్తంది. ఇలా పింఛన్, గ్యాస్ , సన్నబియ్యం అన్నీ సీఎం కేసీఆర్ సారే ఇస్తున్నారని న్నారు. ఇయ్యాల ఇక్కడున్న దళితులు, అన్నదాతలు, పేద ఆర్థికాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారనీ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరంట్, సాగునీరు, తాగునీరు పించన్లు ఇచ్చింది నిజమైతే మూడో సారి కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలి. నాది లోకలే.. నాది తరిగొప్పుల పక్కనున్న షోడశపల్లి. ఒకప్పుడు నల్లగొండ జిల్లా, గతంలో వరంగల్ జిల్లా, ఇప్పుడు ఆ ఊరు జనగామ జిల్లాలో ఉంది.నేను జనగామ ప్రాంత బిడ్డనే..ఇక్కడే పుట్టిన. ఇక్కడి సమస్యలన్నీ తెలిసినోన్ని..రైతు బిడ్డనే..ఇన్ని రోజులు రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన మీరు ఆశీర్వదిస్తే రెండు సార్లు ఎమ్మెల్సీ అయినా ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి ఊసర వెల్లిలా నాలుగు సార్లు పార్టీ మార్చిన వ్యక్తి. తెలంగాణ పోరాటం చేసినప్పుడు అతడికి ఓట్లేస్తే వైఎస్సార్సీపీకి అమ్ముడుపోయిండు. వైఎస్సార్సీపీ నుంచి బీఆర్ఎస్ కు అక్కడ నుంచి బీజేపీకి అక్కడ నుంచి ఇప్పుడు కాంగ్రెస్ అంటే ఒక్కో ఎన్నికప్పుడు ఒక్కో పార్టీ మారుతడన్నారు. కొమ్మూరికి నిజాయితీ ఉంటే పింఛన్లు, ఇళ్లు, రోడ్లు ఇలా అభివృద్ధి చేసే పనుల్లోపోటీ పడాలే.. సేవ చేయాలే కానీ ఉత్త మాటలు మాట్లాడొద్దని అన్నారు. రేషన్ కార్డు పట్టుకుని నీలిమా హాస్పిటల్ కు వెళ్తే పైసా ఖర్చు లేకుండా అక్కడ వైద్యం ఉచితంగా అందిస్తా అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయిస్తా అని అన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇంకా చాలా మంచి పనులు చేస్తా జనగామను దేశంలోనే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతానని అన్నారు. వారితో పాటు జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టి అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, మండల బందు అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, నాయకులు కృష్ణం రాజు ఆయా గ్రామాల మాజీ తాజా సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం



**వెంకటాపురం నూగురు, నవంబర్ 14, మనం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఉదయం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రజల హక్కుల సాధనకు కృషి చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రైతు సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు చిట్టెం ఆదినారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల బాబు కోసం కమ్యూనిస్టు రాజ్యం రావలసిన అవసరం ఎంతో ఉందన్నారు. వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ నాయకులు చిట్టెం ఆదినారాయణ, అంబేద్కర్‌నగర్ శాఖ కార్యదర్శి, కోగిల మాణిక్యం, పార్టీ సభ్యులు సంద్ర సమ్మయ్య, కోగిల రమేష్, కోగిల ముతేష్, వావిలాల మోహన్, బంటు నరసింహారావు, ఇల్లందుల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



**వెంకటాపురం నూగురు, నవంబర్ 14, మనం న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది జరిగిన 10 వ తరగతి పరీక్షల్లో పాఠశాల టాపర్ గా నిలిచిన డెక్క ధరణి, యోగిలకు మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదే పాఠశాలలో 1988-89 సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రోత్సాహకాలు అందజేశారు. గతంలో ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి చిన్ని కృష్ణ హైదరాబాద్ లో సిటీ కాలేజిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ర్యాంకు సాధించిన డెక్క ధరణికి రూ.10,000 లు, ద్వితీయ ర్యాంక్ సాధించిన యోగి కి రూ.10,000 అంద జేశారు. ధరణికి ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి మండల కేంద్రంలోని ఓ ప్రవేటు పాఠశాల లో విద్యను బోధిస్తున్న శ్రీదేవి తన తల్లి జానకమ్మ జ్ఞాపకార్ధం రూ.5,000 అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగ పడుతాయన్నారు. విద్యార్థులకు గతేడాదినుంది ప్రోత్సాహకాలు అందిస్తున్న పూర్వ విద్యార్థుల ను ఈ సందర్బంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, శ్రీనివాస్ రావు, జయరాజ్, పూర్వవిద్యార్థులు పోలోజు రాజేంద్రప్రసాద్, పుల్లగొమ్మి జగన్మోహనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌కు భారీ షాక్

**-కొండా సుస్మిత పటేల్ (చిట్టక్క) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**-వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొండా సురేఖ ని గెలిపించడమే లక్ష్యంగా కదులుతున్న ప్రజలు**



**వరంగల్, నవంబర్ 14, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 22 వ డివిజన్ లో చేరికల సందర్భంగా కొండా సుస్మిత పటేల్ (చిట్టక్క) రాగానే చిట్టక్క కి బాణాసంచా పేలుస్తూ గజమాలతో భారీగా స్వాగతం పలికిన కార్యకర్తలు అనంతరం ఎస్సీ కాలనీ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు, మహిళలు 200 మంది మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన కొండా దంపతుల రాజకీయ వారసురాలు కొండా సుస్మిత పటేల్..ఈ సందర్భంగా కొండ సుస్మిత పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేందర్ చేసే అరాచకాలు అన్యాయాలు అవినీతి అక్రమాలు నలిగిపోయి పేద ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్వచ్ఛందంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలియజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాలలో ఏమీ అభివృద్ధి జరిగిందో మీ అందరికీ తెలుసు అధికారం అడ్డం పెట్టుకుని సామాన్యులకు చేసిందేమీ లేదు కానీ హంగు ఆర్భాటాలే తప్ప అని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జోరులో ఉందని అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మోసపూరితపు మాటలకు, దొంగ హామీలకు లొంగకూడదని ధైర్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కొండా సురేఖ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొండా సుస్మిత పటేల్ కోరడం జరిగింది. కొండా దంపతులు మీకు ఎల్లవేళలా ఎలాంటి ఆపదలోనైనా అండగా ఉంటారని ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత కొండ కుటుంబం తీసుకుంటుందని కొండా సుస్మిత పటేల్ తెలియజేశారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం..!!





**-బిఆర్ఎస్ అభ్యర్థి విజయంతోనే ఏజెన్సీ అభివృద్ధి..!!**

**వెంకటాపురం నూగురు, నవంబర్ 14, మనం న్యూస్:** ఒక్కసారి అధికార టీఆర్ఎస్ పార్టీకి భద్రాద్రి అసెంబ్లీ నియోజకవర్గ విజయాన్ని అందిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు, భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి తాత మధులు పేర్కొన్నారు. మంగళవారం వెంకటాపురం మండల పర్యటనలో భాగంగా ఎదిర గ్రామం నుండి వెంకటాపురం మండల కేంద్రం వరకు భారీ ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏదిరా, సురవీడు, కొండాపురం, ఆలుబాక, అబ్బాయి గూడెం, రామచంద్రాపురం, వీరభద్రవరం, పాత్ర పురం గ్రామాల మీదుగా వెంకటాపురం మండల కేంద్రం వరకు జరిగిన పలు సమావేశాల్లో మాట్లాడారు. గతంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన అనేకమంది ఎమ్మెల్యేలు ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిస్థాయిలో మరిచారని వారు విమర్శించారు. అసెంబ్లీ చరిత్రలోనే ఇప్పటివరకు 11 సార్లు అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధించిన కారణంగా ఏమాత్రం అభివృద్ధి ఈ ప్రాంతంలో జరగలేదన్నారు. కేవలం ఒకే ఒక్కసారి కాంగ్రెస్ అభ్యర్థి భద్రాచలం నియోజవర్గంలో విజయం సాధించిన సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అభివృద్ధి మాటే లేదన్నారు. ఒకసారి బిఆర్ఎస్ అభ్యర్థికి అవకాశం ఇస్తే భద్రాచలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి కబుర్లు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిందని వివరించారు. కానీ భద్రాచలం నియోజకవర్గం లో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం లేకపోవడంతో అభివృద్ధి కుంటు పడిందన్నారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువస్తే అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే రీతిలో వినూత్నమైన సంక్షేమ పథకాలను కెసిఆర్ నాయకత్వంలో తీసుకువచ్చేందుకు మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి తో పాటు అభివృద్ధి సంక్షేమం సమాన స్థాయిలో జరిగేలా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ లో పలు చేరికలు జరిగాయి. అంతకుముందు మండలంలో కి వచ్చిన బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు, తాతా మధుసూదన్ లకు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో ఘన స్వాగతం లభించింది. ఎదర గ్రామం నుండి సుమారు 1000 బైకులతో మండల కేంద్రం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత స్థానికులు ఉత్సాహాల నడుమ ర్యాలీలో పాల్గొన్నారు. వెంకటాపురం వాజేడు మండలాల బిఆర్ఎస్ ఎన్నికల కో కన్వీనర్ గోదావరి నరసింహమూర్తి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గంప రాంబాబు ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేశారు.



# రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-భారీగా జనం తరలి రావాలి**

**-కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**



**జనగామ, నవంబర్ 14, మనం ప్రతినిధి :** గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం నష్టపోతున్న విధానాన్ని వివరించేందుకు నేడు నిర్వహించే రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు జనగామ నియోజకవర్గ ప్రజలు అభిమానులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .జనగామ ప్రెస్టన్ హైస్కూల్ జరిగే సమర శంఖారావం భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొంటారని జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు సుమారుగా 70, వేల మంది తరలించడం జరిగిందితుందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు నాటి నుండి కేసీఆర్ నీళ్ల నియామకాలు అని అబద్ధాలు చెప్పి తెలంగాణలో అధికారం రావడం జరిగిందని, నాటినుండి కేసీఆర్ భూ కుంభకోణాలు ఇసుక కుంభకోణాలు భూగర్భ జలాల కుంభకోణాలు చేయడమే కాకుండా తెలంగాణలో ఒక నిరుద్యోగులకు కూడా ఉద్యోగం ఇవ్వలేదని ప్రతాప్ రెడ్డి మండి పడ్డారు. టిఆర్ఎస్ పాలనలో గవర్నమెంట్ ఉద్యోగులకు 15వ తారీకు వచ్చినా కూడా జీతాలు రాని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికెళ్లిన అబద్ధాలు చెబుతూ అభ్యర్థనలను గెలిపించాలని కోరుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడని ఇది నమ్మి ఓటేస్తే ఉన్నది అమ్ముకొనుడే అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయి ఉండి సాధారణ వ్యక్తి లాగా అబద్ధాలు చెబుతూ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతున్నారని అన్నారు జనగామ నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా ఉండి గోదావరి జలాలను జనగామకు తీసుకురావడం జరిగిందని జనగామకు తీసుకువచ్చిన జలాలను దొంగతనంగా దౌర్జన్యంగా సిద్దిపేట జిల్లాలకు తరలిస్తున్నాడని ఇలాంటి ముఖ్యమంత్రి ఇప్పటికైనా మారాల్సిందేనా అని, జనగామ నియోజకవర్గంలో రెండు లక్షల 30 మంది ఓటర్లు ఉన్నారని అందులో ఏ ఒక్కరు స్థానికుడు కూడా పోటీ చేయడానికి అర్హులు లేరా స్థానికేతరడైన పల్లె రాజేశ్వర్ రెడ్డిని జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టి జనగామను దోచుకోవడానికి పంపించాడని అన్నారు. నేను స్థానికున్ని నేను గతంలో ఎమ్మెల్యేగా ఉండి జనగామలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఇప్పుడు కూడా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తా ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్రమల్ల సుధాకర్, కొత్త కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, చరబుడ్ల దయాకర్ రెడ్డి , వడ్లకొండ %రాజు% డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, జనగామ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, చేంచరపు బుచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు, ఎంపీటీసీ మెరుగు బాలరాజు, బడికే కృష్ణ స్వామి ఎండీ అన్వర్, ఆలేటి సిద్దిరాములు, చేంచారపూ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేశ్, గాదపక రామచందర్, జక్కుల వేణు మాధవ్, రామగళ్ళ విజయ్, గనిపక మహేందర్, రంగరాజు ప్రవీణ్ ,మినుకురి మహేందర్ రెడ్డి, దోర్నాల వెంకటేశ్వర్లు, తాటి కనుక స్వామి, వెంకట్ రెడ్డి పట్టురి శ్రీనివాస్, కట్ట కృష్ణ, కోట నాయక్, జయ మల్లేష్ తోట సత్యం, దాసరి శేఖర్, బత్తినీ శ్రీశైలం, దాసరి క్రాంతి, గందమల్ల కమలాకర్, గుగ్గీల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## దేశం గర్వించదగ్గ పథకాలు అమలు చేసాం




**పరకాల, నవంబర్ 14, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్ల పాలన లో తెలంగాణకు అన్యాయం చేసారని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను అభివృద్ధి జరగకుండా అడ్డుపడ్డారని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పటి నుండి దేశం గర్వించదగ్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు ,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

## రైతు రాజ్యం తెచ్చిన నాయకుడు కేసీఆర్

**ఆత్మకూరు, నవంబర్ 14, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో ఆత్మకూరు మండలంలోని కొత్తగట్టు గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గ బి.ఆర్.యస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ గుండాలను ఉన్నారని,ఆ గుండాల రాజ్యం పోయి, గుండె నిండా ఆత్మీయత గల రాజకీయాలు వచ్చాయని,రౌడీల రాజ్యం పోయి ,రైతుల రాజ్యం వచ్చిందని అన్నారు..కాంగ్రెస్ పార్టీ గత 60 ఏండ్ల పాలన లో ఎన్నో అరాచకాలు చేసారని,కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ అనే చెప్పే పథకాలు మీరు పాలిస్తున్న అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సంక్షేమ పథకాలు అమలు చేసామని అభివృద్ధి చూసి ఓర్వలేక ఆగం చేయాలని చూస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసామని రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు కేసీఆర్ అమలు చేస్తారని అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**రఘునాథపల్లి, నవం బర్ 14, మనం న్యూస్ :** రఘునాథపల్లి మండలం గబ్బేట గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీ గబ్బేట గ్రామ అధ్యక్షులు బండి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా పార్టీలో చేరుతున్న జెనిగల భాస్కర్, నరసింహుల సోమయ్య, శాతరబోయిన రమేష్, నీరటి నరసింహులు, పిట్టల అనిల్, కత్తుల చంద్రయ్య, నరసింహుల ఆంజనేయులు, చిట్యాల సారయ్యలకు గ్రామ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరాను అత్యధిక మెజార్టీతో గెలిపించేదుకు పార్టీ కార్యకర్త సైనికునిగా పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిట్టబోయిన రాజు, ఎంపీటీసీ గూడెల్లి శిరీష సురేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం యువత బిఆర్ఎస్‌లోకి చేరిక



**పరకాల, నవంబర్ 14, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం లోని యువత పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి కి మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుల వృత్తులను ప్రోత్సహించిన నాయకుడు , వారికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ ని, ప్రతి కుల సంఘాలకు భవనాలు ఏర్పాటు చేసి వారికి అందజేస్తామని అన్నారు. పార్టీ లో చేరిన వారు గడ్డం విష్ణు, అనిల్, ఊరుగొండ అశోక్, ఎండి. ఆఫ్రోజ్, ఉమర్ పాషా, హసన్ బాబా, సైని అఖిల్, పురంశెట్టి శివ కుమార్, వి అజయ్, అవరంశెట్టి సిద్దు, పురంశెట్టి వీక్కీ, కొట్టే నితిన్, టి సాయి కుమార్, ఏ శివ, టి దేవేందర్, ఓ అబ్బాస్, ఎం నిఖిల్, జి ప్రశాంత్, జి.ఆకాష్ , పి.శ్రీమంత్, ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు




**పాలకుర్తి, నవంబర్ 14, మనం న్యూస్ :** తొర్రూరు బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మంగళవారం తొర్రూర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ హాజరయ్య సభకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుండి అన్ని గ్రామాల్లోని ప్రజలందరూ పార్టీ శ్రేణులు వాహనాల ద్వారా టూ వీలర్స్ ద్వారా భారీగా ర్యాలీ గా తరలి వెళ్లారు. గిరిజనులు సేవాలాల్ మహారాజ్ నాయకులు వారి వస్త్ర వేషాధారణతో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు .గ్రామాలలోని ప్రజాప్రతినిధులు ఇంచార్జీలు ప్రజలను భారీ సంఖ్యలో తరలించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిందని వారు అన్నారు .రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన రాష్ట్ర పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. ప్రజా ఆశీర్వాద సభకు తరలిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి జడ్పిటిసి పి శ్రీనివాసరావు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఇంచార్జీలు నాయకులు తదితరులు ఉన్నారు.

## బమ్మెరలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం

**పాలకుర్తి, నవంబర్ 14, మనం న్యూస్ :** మండలం లోని బమ్మెర గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం నిర్వహించారు.బమ్మెర గ్రామంలో సాక్షత్తు కోలువైన ఆలేటి ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి గడప గడప ప్రచారాన్ని ప్రారంభించమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి కి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు.గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం,పాలకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జి కొండ శ్రీను, వార్డు మెంబర్ లు కుంట శ్రీను,సుడిగాల యాకయ్యా, మంద మల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని సురేష్,ప్రధాన కార్యదర్శి వంగాల అశోక్,యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**-కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**-బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి**



**రఘునాథపల్లి, నవంబర్ 14, మనం న్యూస్ :** జనగామ జిల్లా బిఅర్ఎస్ పార్టి కార్యాలయంలో రఘునాథ్ పల్లి బిఅర్ఎస్ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధి గా కడియం శ్రీహరి పాల్గోని మాట్లాడుతూ..ఈ నెల 20వ తేదిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.నవంబర్ 15, 16, 17 తేదీలలో రెండవ విడత గడప గడపకు బి ఆర్ ఎస్ ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టాలనీ కడియం శ్రీహరి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి చేరేలా గడపగడపకు తిరుగుతు కార్యకర్తలు వివరించాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జడ్పిటిసి బొల్లం అజయ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, డా" బొల్లపల్లి కృష్ణ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శివ కుమార్, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు నామాల బుచ్చయ్య,మాజీ ఎంపీపీ అనిత, లక్ష్మయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, జిల్లా రైతు సమన్వయ సభ్యురాలు రమాదేవి, నాయకులు బిర్రు మధు, గూడ కిరణ్, ద్యావరా యాకయ్య, లోనే శ్రవణ్ క్లస్టర్ ఇంచార్జిలు, క్లస్టర్ సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, గ్రామ రైతు కోఆర్డినేటర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ బూత్ కన్వీనర్స్, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు చరమగీతం పాడాలంటే బిజెపికే ఓటేయండి





**-స్టేషన్ఘన్పూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రామారావు**

**రఘునాథపల్లి, నవంబర్ 14, మనం న్యూస్ :** నిత్యం అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రి కేసీఆర్ ను గద్దె దింపాలంటే ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని స్టేషన్ ఘనపూర్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ విజయరామారావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గిద్ద బండ తండా, మేకల గట్టు, రామరాయని బంగ్లా, మండేల గూడెం, కిలాషాపూర్, మంగళి బండ తండా, పొట్టి గుబ్బడి తండా, ఆంధ్ర తండా గ్రామాలలో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ గురించి తనకు పూర్తిగా తెలుసునని తెలంగాణ ఉద్యమ సమయం నుండి నిత్యం అబద్ధాలు చెబుతూ తను తన కుటుంబం కోసమే మేలు జరిగేలా చేసుకుంటున్న ముఖ్యమంత్రిని గద్దె దింపాలన్నారు. గడి లాంటి ప్రగతి భవనం నిర్మించుకొని అందులోకి ఎవరినీ అనుమతించకుండా నైజాం పరిపాలన చేస్తున్నాడని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్ ను పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టకుండా కేంద్రాన్ని బద్నాం చేస్తున్నాడని అన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న బిజెపికి ఓటు వేసి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన మహిళా రైతులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా వెంకట్ రెడ్డి, నాయకులు కల్ప గూరి ప్రభాకర్, మార్కల వెంకటరెడ్డి, కావటి ముత్యాలు యాదవ్,మంద వెంకటేష్ యాదవ్, వల్లాల వెంకటేష్ యాదవ్, వల్లాల ఉపేందర్, పడకంటి రవీందర్, రంగు రాజశేఖర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో

# బీసీలకు అవగాహన కల్పించిన బీసీ నాయకులు

**మల్హార్, నవంబర్ 14,మనం న్యూస్ :** మండలంలోని రుద్రారం గ్రామంలో బిసి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుపు గురించి ఇంటింటా ప్రచారం మండలంలో ఉన్న బీసీ కుల సంఘాలు ఒకటిగా కలిసి ఉండి మన ఓటు మన సీటు రాజ్యాధికారం రావాలంటే మంథని నియోజక వర్గంలో ప్రజలు 65 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణ రెడ్డి అగ్రనాయకులు ఈ ప్రాంతాన్ని పరిపాలించారు బీసీలకు అభివృద్ధి జరిగిందేమీ లేదు మరి ఇంకా కూడా అధికార ఆశతో ఉన్నారు ఇప్పటికైనా బీసీలు మేలుకోండి రాజ్యాధికారం సాధించుకోండి మన బీసీ కులస్తులకు అభివృద్ధి జరగాలంటే



రాజకీయాల్లో అధికారం రావాలంటే ప్రజలు ఓట్లు వేస్తే గెలిస్తే హైదరాబాద్లో ఉండే నాయకుడు కావాలా ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు కావాలని విజయగిరి సమ్మయ్య అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి అనిపెద్ది రాంబాబు,వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుసాల రవి,విశ్వ బ్రహ్మిన సంఘం జిల్లా నాయకులు ఓదెల బ్రహ్మ చారి,కేశవ చారి పాల్గొన్నారు

## కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్150 బైకులతో ర్యాలీ



**లింగాల ఘనపురం, నవంబర్ 14, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అధిక మెజార్టీతో గేలిపించాలని మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ, బూత్ కమిటి , యూత్ కమిటి ఆధ్వర్యంలో 150 బైకులతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్థానిక జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ కన్వీనర్ జనగాం యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షులు జగిల్లపురం యాదగిరి,మండల సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు,రాజేష్, సురేష్, నర్సింహా, శ్రీనివాస్, వంగ శ్రీనివాస్, విద్యాసాగర్, తదితరులు ఉన్నారు

## ఆదర్శలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-స్వయం పాలన, ఫ్యాషన్ పరేడ్‌లతో అలరించిన విద్యార్థులు**




**కాటారం, నవంబర్ 14, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనంద ఉత్సవాల మధ్య మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులే టీచర్ల అవతారంలో స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి




**పాలకుర్తి, నవంబర్ 14, మనం న్యూస్ :** మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు,డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి జనగామ శ్రీ ఆదిత్య హాస్పిటల్ అధినేత మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు. తొర్రుర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరి కండువా కప్పుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పర్వతగిరి జడ్పీటీసీ బానోత్ సింగ్ లాల్





**పర్వతగిరి, నవంబర్ 14, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కె ఆర్ నాగరాజు గెలుపు కోరుతూ మామునూరులో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి ఎన్నికల ప్రచార సభలో పర్వతగిరి జడ్పిటిసి బానోతు సింగ్ లాల్ ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.సింగ్ లాల్ చేరికతో పర్వతగిరి మండలంలో టిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది.రాజకీయ జన్మనిచ్చి పదవులు ఇచ్చిన పార్టీని మోసం చేసి కాంగ్రెస్ లోకి వెళ్లిన జడ్పిటిసి సింగ్ లాల్ తో మండలంలోని ఏ ఒక్క బంజారా నాయకులూ కానీ వెళ్ళడం లేదని సొంత సామాజిక వర్గంలోనే ఆదరణ లేదని మండల ఎస్టీ సెల్ నాయకులు అన్నారు. మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ లో చేరిన పర్వతగిరి జడ్పిటిసి సింగ్ లాల్ రాజకీయ జన్మనిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి స్వార్థం కోసం ఇతర పార్టీలో చేరడం జరిగిందని ఎస్టీ సెల్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు విమర్శించారు. పార్టీ నుండి వెళ్లిపోయినందుకు బాణాసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునవత్ కమల, మాజీ జడ్పిటిసి లూనావత్ పంతులు, సర్పంచ్ల ఫోరం మండల కార్యదర్శి బానోతు వెంకన్న, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు బానోత్ రవి, మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు, కల్లెడ పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,ఎస్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

**-నైతికి విలువలతో కూడిన జీవనవిధానాన్ని అలవరుచుకోవాలి.**

**తల్లిదండ్రులకు సమాజానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలి.**

**సాన్మారియా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**

**పాఠశాల డైరెక్టర్ తుమ్మ జగన్మోహన్ రెడ్డి**




**జనగావం, నవంబర్ 14, మనం ప్రతినిధి :** పాఠశాలలో విద్యన భ్యసిస్తున్న విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు నైతిక విలువలు గల జీవన విదానాన్ని అలవరుచుకుని తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ జగన్మోహన్ రెడ్డి నీరజలు అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని సాన్మారియా పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆంటోని ఆద్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరై జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. పాఠశాలలో నిర్వహించిన బాలలో దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంస్రృతిక కార్యక్రమాలలో పాల్గొని అందరిని అలరింపజేశారు. పాఠశాలలో వంద శాతం హజరుతో పాటు విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంథోని మేనేజర్ మదు. కో-ఆర్డినేటర్లు శిభూచక్రవర్తి, కృష్ణకాంత్, శిల్ప, సంధ్య, జ్యోతి విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంథనితో నాది ఓట్ల బంధం కాదు.. పేగు బంధం

**ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాయకుడిగా కాదు.. మీ సేవకుడిగా పని చేస్తా..**

**తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..**

**కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మంథనిలో మళ్లీ చీకట్లే..**

**30 ఏళ్లలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని ఎమ్మెల్యే గా నాలుగేళ్లలో చేసి చూపించా..**

**ఆశీర్వదించండి ఇంకా అభివృద్ధి చేస్తా : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**



**మల్హర్, నవంబర్ 14, మనం న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాయకుడిగా కాదు.. మీ కుటుంబ సభ్యుడిగా.. మీలో ఒకడిగా.. సేవ చేస్తానని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్నన్ పల్లి, నాచారం, తాడ్వాయి, మల్లంపల్లి, పాత రుద్రారం, రుద్రారం, శభాష్ నగర్, జింగిడిపల్లి, ఎడ్లపల్లి, శాలపల్లి, వల్లెంకుంట గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ తో కలిసి ఎన్నికల విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో కదిలిన గులాబీదండుతో గ్రామలన్ని గులాబీమయంగా మారాయి. ఎన్నికల విస్తృత ప్రచారానికి విచ్చేసిన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్, జక్కు శ్రీహరిని రాకేష్ లకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. పుట్ట మధూకర్ ఎన్నికల ప్రచార వాహనాన్ని ఆపి మహిళలు హారతులు ఇచ్చారు. దారి పొడుగునా పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రుద్రారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ఓట్లు రాగానే కాంగ్రెస్ పార్టీ లీడర్లు డబ్బు సంచులతో.. తప్పుడు హామీలతో ప్రజలను 30 ఏండ్లుగా మభ్యపెడుతున్నారని అన్నారు. అనేక సందర్భాల్లో ప్రజలు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నిక సరైన వ్యక్తికి ఓటు వేయకపోవడంతోనే మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకే కుటుంబం చేతిలో 30 ఏండ్లుగా బందీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రం రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా చేయని అభివృద్ధిని 2014 లో నేను ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగేళ్లలో చేసి చూపించానని పుట్ట మధు అన్నారు. గత 30 ఏండ్లుగా ఎన్నికలు రాంగానే రుద్రారం లాంటి గ్రామాలు ఎమ్మెల్యే గా ఎన్నుకునే అభ్యర్థి మనకు మన గ్రామానికి ఏదైనా మంచి చేశాడా..లేదా అని కనీసం ఆలోచించకుండా కాంగ్రెస్ పార్టీకి గుడ్డిగా ఓట్లు వేయడం, ఓట్లు వేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచాక హైదరాబాదు లాంటి నగరాలకే పరిమితం అవడం, మళ్లీ ఓట్లు రాగానే రుద్రారం గ్రామంలో డబ్బు సంచులతో ప్రజలను మభ్య పెట్టడం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు అలవాటైందని పుట్ట మధు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు కల్పించిన ఓటు హక్కు విలువను ప్రజలు గుర్తించి సరైన వ్యక్తిని మంథని ఎమ్మెల్యే గా గెలిపించుకోకపోవడంతోనే 30 ఏళ్లుగా మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చేతుల్లో బందీ అయ్యి చీకట్లో మగ్గుతుందని పుట్ట మధుకర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేవి ఆరు గ్యారెంటీలు కాదని, ఆరు మోసాలని.. పచ్చి అబద్దాలని పుట్ట మధుకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే మంథనిలో మళ్లీ దళారి రాజ్యం వస్తుందన్నారు. 60 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కష్టాలు తప్పలేదని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఆడబిడ్డలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 సీఎం కేసీఆర్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు, మరణించిన రైతు కుటుంబానికి రూ.5 లక్షలు, రైతు బంధు పథకం ద్వారా పంట పెట్టుబడి అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మూడు గంటలు కరెంటు కావాలా..? బీఆర్ఎస్ 24 గంటల కరెంటు కావాలా..? మంథని నియోజకవర్గ ఓటర్లు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పుట్ట మధూకర్ అన్నారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి సుమారు 200 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, పీఏసిఎస్ చైర్మన్ రామారావు, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షులు జాగరి హరీష్, నాయకులు కోట రవి, మల్క సూర్య ప్రకాష్ రావు, వాల యాదగిరి రావు, అజ్మీర బాలాజీ, కాసాని రామయ్య, కాసాని శ్రీశైలం, పగడాల ధనలక్ష్మి నారాయణ, టిఆర్ఎస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్ధికి బ్రహ్మరథం పట్టిన వెంకటాపురం మండల ప్రజలు





**-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. తెల్ల వెంకటరావు, ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్**

**వెంకటాపురం నూగురు, నవంబర్ 14, మనం న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు చిరునామగా నిలిచిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్, వి ఆర్ ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు కోరారు. మంగళవారం వెంకటాపురం మండలంలో వారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజవర్గ అభివృద్ధికి దోహదం చేస్తానని అభ్యర్థి తెల్లం వెంకట్రావు తెలిపారు. వెంకటాపురం మండలం రోడ్ షో కార్యక్రమంలో భాగంగా వారు ఆలుబాక, మొర్రవానిగూడెం, రామచంద్రపురం, వీరభద్రవరం, పాత్రాపురం, ఉప్పెడ, వి ఆర్ కె పురం గ్రామాలలో మరియు వెంకటాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వెంకటాపురం మండల వ్యాప్తంగా స్పందన లభించింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున వివిధ గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు పార్టీలోకి ఆహ్వానించారు. వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వారు ముఖ్య అతిథులతో కలిసి ప్రారంభించారు. పార్టీ కార్యాలయం ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ ఇంచార్జ మానే రామకృష్ణ, వాజేడు, వెంకటాపురం మండలాల ఎన్నికల కన్వీనర్ బోదబోయిన బుచ్చయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు , సొసైటీ డైరెక్టర్ గూడపాటి శ్రీను, నియోజకవర్గ ప్రచార కన్వీనర్ బొలిశెట్టి రంగారావు, వెంకటాపురం మండలాల ఎన్నికల కో కన్వీనర్ గూడవర్తి నరసింహమూర్తి, బి ఆర్ ఎస్ మండల అధికార ప్రతినిధి దర్రా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్య కు గ్రామ గ్రామాన బ్రహ్మరథం





**-భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు**
**ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలసాని**
**-కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న యగ్గడి అంజయ్య**
**-మండలంలో బిఆర్ఎస్ నుండి భారీ చేరికలు**

**వాజేడు, నవంబర్ 14, మనం న్యూస్:** భద్రాచలం నియోజకవర్గం లో గల వాజేడు మండలంలో మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొదెం వీరయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమం మంగళవారం ఉదయం మండల పరిధిలో గల పూసురు సూరు మండపాక గ్రామం నుండి ప్రారంభమై వాజేడు, గుమ్మడిదొడ్డి, చెరుకూరు, కృష్ణాపురం, చంద్రుపట్ల పేరూరు ధర్మవరం గ్రామాల్లో ద్విచక్ర వాహన ర్యాలీతో గ్రామ గ్రామాన తిరుగుతూ పేరూరులో బహిరంగ సభ నిర్వహించారు. కాగా ప్రచార ర్యాలీకి మండల నలుమూల నుండి అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చూపరులకు కనువిందు చేశారు. ఎమ్మెల్యే పోదాం వీరయ్య పర్యటించిన గ్రామ గ్రామాన ప్రజలు పూలమాలతో తమ నాయకున్ని ఆహ్వానిస్తూ రెట్టింపు ఉత్సాహంతో డప్పు వాయిద్యాలతో బ్రహ్మరథం పట్టారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలసాని లక్ష్మీనారాయణ తమ వాక్ చాతుర్యంతో కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపారు. పోదెం వీరయ్య, బాలసాని లక్ష్మీనారాయణ తో పాటు వెంకటాపురం వాజేడు మండలం ముఖ్య నాయకులు భారీ ర్యాలీగా వెళ్లి చంద్రుపట్ల గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ అంజయ్య ఇంటికి చేరుకొని ఆయనను బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు చంద్రుపట్ల గ్రామంలో గల 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం సభా ప్రాంగణము చేరుకొని సభలో ముఖ్యఅతిథిగా బాలసాని మాట్లాడుతూ ఈ ప్రాంతం ప్రతి గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు చేపట్టానని , ఎమ్మెల్సీ కోట ద్వారా సిసి రోడ్లు వేయించానని, ఈ ప్రాంతం వాసిగా ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసులను నాయకులుగా అభివృద్ధి చేయటానికి ఎంతో కృషిచేసిన, ఇప్పుడు కొంతమంది ప్యాకేజీ స్టార్లుగా మారి నన్ను విస్మరించారని వాళ్లకు పుట్టగతులు ఉండవని, భవిష్యత్తులో అనాధలుగా మిగులుతారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చేశానని చెప్తున్నా కెసిఆర్ భద్రాచలం నియోజకవర్గం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్కసారి అయినా వచ్చిన పాపన పోలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నందువల్లే నేను రాజీనామా చేయవలసి వచ్చిందని అదేకాక నన్ను నమ్ముకొని ఉన్న నాయకులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అవసరానికో పార్టీ మారే తెల్ల వెంకటరావుకు ఇచ్చినందున మనస్థాపానికి గురై రాజీనామా చేశానే తప్ప నా స్వార్థ ప్రయోజనాలు లేవని అన్నారు. వాజేడు మండలంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి మోడీ కుంట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి బడ్జెట్ కేటాయిస్తే ఆ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం విస్మరించడమే గాక కట్టిన ప్రాజెక్టులన్ని తలా తోక లేకుండా కట్టి ఉన్నాయని ఏ సమయంలోనైనా ప్రమాదం దాపురిస్తే వాజేడు మండలం లోగల సగం గ్రామాలు ముంపునకు గురి కావడం ఖాయమని ఆయన బిఆర్ఎస్ పార్టీపై విరుచుకపడ్డారు. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, చేయి గుర్తుకు ఓటు వేసి పోదేం వీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి డిసెంబర్ 9వ తారీఖున సోనియా గాంధీ పుట్టిన రోజున తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మకు కానుక ఇవ్వాలని ప్రజలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం నని, మళ్లీ ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ప్రజలను వేడుకున్నారు. అనంతరం పార్టీలోకి బిఆర్ఎస్, బిజెపి ల నుండి కాంగ్రెస్ లోకి సుమారు 200 మంది చేరారు. ఈ పరిణామం బిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ అని చెప్పవచ్చు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అత్యధిక మెజార్టీ వస్తుందని పొదెం వీరయ్య ధీమా వ్యక్తం చేశారు.

## ఎవరిని కదిలించినా చల్లా ధర్మారెడ్డి అక్రమాల గురించే చెబుతున్నారు

**(ఫోటో 14 వరంగల్ 9)**
**- షాడో ఎమ్మెల్యేగా నిమ్మగడ్డ తీరు అందరికీ తెలుసు**
**- అసైన్డ్, చెరువు శిఖం, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన దగాకోరుగా చిత్రీకరిస్తున్నారు**
**- మహిళలను నిండా ముంచిన సర్కారుగా బిఆర్ఎస్ చరిత్రలో నిలిచిపోతుంది**
**- కేసీఆర్ ఒక్కడితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు**
**- పావలా వడ్డీ రుణాలు లేవు- పట్టించుకునే నాయకులే కరువు**
**- సోనియమ్మ ఆకాంక్షను పట్టించుకోలేదు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు**
**ఎన్నికల ప్రచార యాత్రలో రేవూరి ప్రకాశ్ రెడ్డి మండిపాటు**



**వరంగల్ (సంగెం), నవంబర్ 14, మనం న్యూస్ :** పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచార యాత్ర ఊరూరా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఎక్కడికి వెళ్లినా ప్రజలు జననేతకు ఘన స్వాగతం పలుకుతున్నారు. పరకాల నియోజకవర్గం సంగెం మండలం లో మొదలైన ప్రచార యాత్ర బిక్కోజి నాయక్ తండాతో మొదలై ఎలుగూరు స్టేషన్, నర్సానగర్, తిమ్మాపురం మీదుగా సాగింది. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరిని కదిలించినా చల్లా ధర్మారెడ్డి అక్రమాల గురించే చెబుతున్నారని అన్నారు. అసైన్డ్ భూములు, చెరువు శిఖం భూములు, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన దగాకోరుగా ప్రజల గుండెల్లో ధర్మారెడ్డి చెరగని స్థానమే సంపాదించుకున్నారని విమర్శించారు. ధర్మారెడ్డి అధర్మ పాలనతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్న మాట అక్షర సత్యం కాదా అని అడిగారు. ప్రజలకు అందుబాటులో లేని ఎమ్మెల్యే ఎందుకని ప్రశ్నించారు. నిమ్మగడ్డ షాడో ఎమ్మెల్యేగా కొనసాగుతూ ఉండడం అందరికీ తెలుసన్నారు. కెసిఆర్ ఒక్కడి పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదని వందలాది మంది యువకుల బలిదానాలతో తెలంగాణ సిద్ధించిందని చెప్పారు. ఎన్నో ఆశలతో సోనియమ్మ ఇచ్చిన తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. నియంత సర్కారును గద్దె దింపితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. భవిష్యత్తు కోసం సరైన నిర్ణయం తీసుకోకపోతే మరో ఐదేళ్లు బాధపడాల్సి వస్తుందని, ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల విజ్ఞతకు సంబంధించినవని చెప్పుకొచ్చారు. అక్రమాలు, అన్యాయాలు, దిగజారుడు రాజకీయాలతో బీఆర్ఎస్ పతనం ఖరారైందని వ్యాఖ్యానించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రచారంలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస చారి, మండల కమిటీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నుదుట బొట్టు పెట్టి...
## రేవంత్ రెడ్డి సభకు రావాలని పిలుపు

**- నేటి రేవంత్ రెడ్డి సభకు భారీగా జనులు తరలిరావాలి**
**- 17 వ. వార్డులో కౌన్సిలర్ అనితతో కలిసి దివ్యారెడ్డి ప్రచారం**
**-జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రచార హోరు**



**జనగామ, నవంబర్ 14, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్తి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం నేడు నిర్వహించనున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి బహిరంగ సభకు భారీగా జనం తరలిరావాలని కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించి పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రం లోని 17 వార్డులో కౌన్సిలర్ అనిత, జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ప్రతాప్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోడలు కొమ్మూరి దివ్య అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పలు వార్డులలో గడగడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ సూత్రాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీని నమ్ముకుంటే ఉన్నది అమ్ముకుంటారని అన్నారు. నేడు జనగామ జిల్లా కేంద్రంలోని ప్రిస్టెన్ ప్రాంగణంలో నిర్వహించనున్న భహిరంగ సభకు జనం భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, మునిసిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సుంకరి నిర్మల, 9 వ ఆ వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మునిభేగం, మహిళా నాయకులు కుకట్ల సుజాత, విద్యావతి, చంద్రకళ, మాదవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ బిజెపి నుండి బి.ఆర్.యస్.లో చేరిన యువకులు



**పరకాల, నవంబర్ 14, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణం నందు ఏబీవీపీ బిజెపి నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బి.ఆర్.యస్.లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆలోచించాలని పరకాల ప్రజల కొరికైనటువంటి రెవెన్యూ డివిజన్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ గారి తో కొట్లాడి సాధించి తీసుకువచ్చామని, పరకాల పట్టణంను అన్ని రకాలుగా అభివృద్ధి చేసామని,పరకాల కు నిధులు తీసుకువచ్చి 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసుకున్నామని ఆ ఆసుపత్రి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పార్టీ లో చేరిన వారు సవిండ్ల శశిధర్ మోర్చ పరకాల పట్టణ కార్యదర్శి ) , వీద ప్రశాంత్ ( సీనియర్ ఏబీవీపీ నాయకులు బొచ్చు దిలీప్ సీపీఐ నాయకుడు ), అరిగెల కరుణాకర్ ,చేరిపెల్లి విష్ణు,ఇర్యాల విజయ్ , మహ్మద్ సమీర్ ,కోగిల నందు , పిట్ట కౌశిక్ , బండారి అభితేజ ,దాసరి ప్రణీత్ , కాడారి అఖిల్ , బండి పవన్ , ముల్కనూరి వంశీ , బోయిని విగ్నేష్ , అల్లం పవన్,అల్లం రణదీర్ , ఇప్ప సాయి చంద్ , రుద్రరాపు రిశీత్ , వీర్ల శివ కుమార్ ఉన్నారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు,బి.ఆర్.యస్.పార్టీ నాయకులు , కార్యకర్తలు , తదితరులు ఉన్నారు